తూర్పు గోదావరిజిల్లా సంక్షిప్త లేఖకుల, టైపోగ్రాఫరుల, టైపిస్టుల, ప్రతికా రచయితల సమావేశం ఈ నెల 14 వ తేదీన శ్రీ భీమలింగమూర్తి గారి అధ్యక్షతను జరిగింది.

అనేకవిధాల సౌలభ్యాన్ని దృష్టిలో వుంచుకుని తెలుగు సంక్షిప్త లేఖన పద్ధతులను వివరిస్తూ శ్రీ పాటిబండ్ల సత్యనారాయణగారు రచించిన తెలుగు గ్రంథాన్ని సంక్షిప్త లేఖనా పద్ధతుల బోధనకు స్వీకరించవలెనని ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశ మొక తీర్మానం చేసింది. కర్నూలు, విజయవాడ, కాకినాడ, శ్రీకాకుళం పట్టణాలలో తాత్కాలిక శిక్షణా సంస్థలను నెలకొల్పి అందులో తెలుగు సంక్షిప్త లేఖనాన్ని బోధించాలని ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానాన్ని సమావేశం ఆమోదించింది.

అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంత్యుత్సవాలలో ప్రజల శ్రద్ధాంజలి

విజయవాడ, మార్చి 22

అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి 54వ జయంత్యుత్సవ సందర్భంలో ఆయనకు శ్రద్ధాంజలి సమర్పిస్తూ యీ క్రింది తీర్మానాలు జరిగినవి.

ఏలూరు, ప్రత్తిపాడు, తొండేరు, కాకరపర్రు, కాయలపోటి, ఉనవకొండ, పురుమండ, బుద్రాసు.

శ్రీ రాఘవాచారిగారికి పి. హెచ్. డి. డిగ్రీ

వాల్తేరు, మార్చి 19

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఆంధ్ర భాషాశాఖలో 'ఆధునిక ఆంధ్రభాష' పై పరిశోధనలు జరిపిన శ్రీ టి. వి. కె. రాఘవాచార్యులు (ఎం. ఏ.) గారికి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీని ఆంధ్రవిశ్వవిద్యాలయం సిండికేటు ప్రదానం చేయడానికి తీర్మానించింది.

నర్సాపురం

నర్సాపురం పంచాయితీబోర్డువారు, బళారు వస్త్రములు తదితర స్థానిక ప్రజానీకం చేసిన నిష్క్రమ్మిని పెంచి, నూతన సంవత్సరానికి విధించిన అధికపన్నులలో కొన్నింటిని తగ్గించారు.

అంగర

రామచంద్రపురం తాలూకా ప్రాథమిక మిడిల్ పాఠశాలను హైదరాబాద్ ప్రభుత్వం ఈ నెల 13 వ తేదీన సమావేశ మైన, తాలూకా బోర్డు బిల్డింగును హైదరాబాద్ ప్రభుత్వం అంగీకరించినట్లు తెలుస్తోంది. పోతే మిగతా 21 లక్షా 40వేలుమాత్రం మున్సిపాలిటీయే ఆ ప్పు చే యా లి వుంటుంది.

ఇప్పుడు అమలులో వున్న పథకం వల్ల వీరా మున్సిపాలిటీకి రూ. 2 లక్షలకు మైనా వస్తోన్నా, యింకు కోసం చేబదులాకి తీర్మానానికి, సాలుసరి నిర్వహణ ఖర్చులకు బొటాబొటీగా సరిపోతోంది. ప్రస్తుతం పట్టణంలో 950 మాత్రమే సర్వీసు కనెక్షన్లను వున్నాయి. కాని 8000 కనెక్షన్లకు డిమాండు వుంది.

కొత్త స్కీము గనుక అమలుకువస్తే ఈ 8000 కనెక్షన్లుఇచ్చి, రు 2,88,000 ఆదాయం చేటా యీ పద్ధతిక్రిందనే పొందవచ్చు. ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యాలయాలకు, సంస్థలకు మొత్తంగా రోజుకి 10 లక్షల గ్యాలన్లు నీరు కావలసివుంటుంది. వీటిలోండి ఏటా 5 లక్షల 40 వేల రూపాయల ఆదాయం పొందవచ్చు. అంటే మొత్తం 8 లక్షల 28 వేల రూపాయల ఆదాయం ఏటా పొందుతూ కొత్త స్కీముకోసం చేసిన ఋణాల తీర్మానానికి, అదనపుపెట్టుబడి, నిర్వహణ ఖర్చులకి యేటా రు.4 లక్షల

(నిగతా 4 వ పేజీలో)

విశాఖపట్నం నేటి పరఫరా పెంపుదలకు ప్రణాళిక

సుమారు 86 లక్షల రూపాయల ఖర్చుకు మునిసిపల్ కౌన్సిల్ ఏకగ్రీవ మోదం

[విశాలాంధ్ర ప్రత్యేక బ్యూరో]

విశాఖపట్నం, మార్చి 20

విశాఖపట్టణంలో రోజుకి 40 లక్షల గ్యాలన్ల నీరు అవసరంగా సరఫరాచేసే ప్రణాళికకోసం అంచనావేయబడిన 85 లక్షల 60 వేల రూపాయలు ఖర్చు, గత సోమవారం జరిగిన మ్యునిసిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

ప్రణాళిక వివరాలివి:

పట్టణంలో 1941 లో వుండిన 70,284 జనాభా 1951 నాటికి, లక్షా 7 వేల 815 కి పెరిగింది. అంటే 10 సంవత్సరాల కాలంలో నూటికి 52 మాపులింపబడుతుంది. అక్కడనుండి, ఇప్పటి 43 వంతులు జనాభా పెరిగింది. కాబట్టి మరొక 10 సంవత్సరాలు గడిచేసరికి ఈ పట్టణం జనాభా 1971 నాటికి 2 లక్షల జనాభా వరకూ పెరుగవచ్చునని అంచనా వేయబడింది.

ప్రస్తుతం నీటి సరఫరా యంత్రాంగం పట్టణ అవసరాలకు కూడా అంతంతమాత్రంగా వుంది. ఇక పరిశ్రమలకు, ఓడరేవుకు అవసరమైన నీటి సరఫరా ఏర్పాటు లేనే లేదు. ఈ పరిస్థితిని చక్కదిద్దటానికి ఈ ప్రణాళిక రచించబడింది.

ప్రస్తుతం నీటి సరఫరా యంత్రాంగం రోజుకి 40 లక్షల గ్యాలన్లు నీరు సరఫరా చేస్తోంది. ఇందులో 10 లక్షల గ్యాలన్లు పోగా అవసరంగా మరొక 40 లక్షల గ్యాలన్లనీరు రోజుకూ సప్లయి చేయాల్సిన స్కీమును యిప్పుడు తయారు చేయబడింది.

వడపోత బావులు

గోస్తనీ నదీ గర్భంలో ఒక దానికి మరొకదానికి 300 అడుగుల దూరంగా 15 వడపోత బావులను అమర్చి చేసే యీ 4 మిలియన్ల గ్యాలన్లు సప్లయి కావలసి వుంది. ఈ విధంగా సేకరించబడ్డ నీటిని పైపులు యే ర్పా ట్లు ద్వా రా, యిప్పటి రోడ్ వర్క్స్ ఆవరణలోనే నిర్మించబోయే మరొక పంపుహౌస్‌కు చేర్చి, అక్కడనుండి 13 మైళ్ళ దూరంలో వున్న రుషికొండ రిజర్వాయరుకు, అక్కడనుండి టౌన్ చర్వీసు రిజర్వాయరుకు, గొట్టాల ద్వారా తర అవసరాలు స్వయానిస్పర్ధంగానే వున్నటు వంటి నగరం కాపాడబడుతుంది. అక్కడనుండి, ఇప్పటి ప్రణాళికక్రింద సప్లయిలేని ప్రాంతాలకు పంపబడుతుంది. అలా పంపేందుకు అవసరంగా పంపకం చేసే గొట్టాలను ఆమరుస్తారు. ఇప్పుడున్న యెండాడ, టౌన్ సర్వీసు రిజర్వాయర్లన్ల ప్రక్కనే మరొక రిజర్వాయర్లను వెరి 5 లక్షల గ్యాలన్ల కపాసిటీలో నిర్మించబడతాయి. ఇప్పుడున్న నీటి పంపక యంత్రాంగం పట్టణ పరిసరాలకు కూడా అంచేల్లుగా సరిపోకుండుతుంది.

కొత్త పథకానికి కావాల్సిన 85 లక్షల 60 వేల రూపాయలలో ముప్పావ్ వంతు భాగం కేంద్రప్రభుత్వం ప్రభుత్వాలు ఆప్యూరాపంలో మంజూరు చేయడానికి అంగీకరించాయని రూఢిగా తెలుస్తోంది. పోతే మిగతా 21 లక్షా 40వేలుమాత్రం మున్సిపాలిటీయే ఆ ప్పు చే యా ల్సి వుంటుంది.

ఇప్పుడు అమలులో వున్న పథకం వల్ల వీరా మున్సిపాలిటీకి రూ. 2 లక్షలకు మైనా వస్తోన్నా, యింకు కోసం చేబదులాకి తీర్మానానికి, సాలుసరి నిర్వహణ ఖర్చులకు బొటాబొటీగా సరిపోతోంది. ప్రస్తుతం పట్టణంలో 950 మాత్రమే సర్వీసు కనెక్షన్లను వున్నాయి. కాని 8000 కనెక్షన్లకు డిమాండు వుంది.

కొత్త స్కీము గనుక అమలుకువస్తే ఈ 8000 కనెక్షన్లుఇచ్చి, రు 2,88,000 ఆదాయం చేటా యీ పద్ధతిక్రిందనే పొందవచ్చు. ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యాలయాలకు, సంస్థలకు మొత్తంగా రోజుకి 10 లక్షల గ్యాలన్లు నీరు కావలసివుంటుంది. వీటిలోండి ఏటా 5 లక్షల 40 వేల రూపాయల ఆదాయం పొందవచ్చు. అంటే మొత్తం 8 లక్షల 28 వేల రూపాయల ఆదాయం ఏటా పొందుతూ కొత్త స్కీముకోసం చేసిన ఋణాల తీర్మానానికి, అదనపుపెట్టుబడి, నిర్వహణ ఖర్చులకి యేటా రు.4 లక్షల

(నిగతా 4 వ పేజీలో)

సుంకాలు ధరలు తగ్గించి చనిపోతున్నవారిని రక్షించండి

సుప్లయిశాఖామంత్రికి హుజూర్‌నగర్ పారిశ్రామికుల మెమోరాండం

హుజూర్‌నగర్, మార్చి 15

హైద్రాబాద్ సప్లయిశాఖ మంత్రి శ్రీ అల్లి రామస్వామిగారికి హుజూర్‌నగర్ తాలూకాలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన చేనేత పారిశ్రామికులు మొన్న ఒక మెమోరాండం సమర్పించుతూ నూలుధరలను వెంటనే తగ్గించాలని కోరారు.

తాలూకాలోని సుమారు 1300 మగ్గాలకు 1000 మగ్గాలకు మాత్రమే కూపన్లు ఇవ్వబడినవి. నూలు ధరలు విపరీతంగా పుండడమేకాక ఈ వెయ్యి మంది నూలు కోటాలు తీసుకోలేకపోతున్నారనిమె మొరాండంలో తెలిపారు.

చేనేత పారిశ్రామికులు రక్షణకు ఈ దిగువ తక్షణచర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రాథమిక సంఘాలద్వారా మగ్గానికి రు 100/- ఆప్యాయివ్వాలి. (ప్ర) ప్రాథమిక సంఘాలకు పేరు ధనానికి 4 రెట్లు ఆప్యాయివ్వాలి. (ర) న్యాయమైన ధరకు చేనేతవారికుండి ప్రభుత్వమే బట్టకొనాలి. (3) ఇంటిపన్ను, వృత్తిపన్ను, రద్దుచేయాలి. (ర) ప్రస్తుతం పనూలు ధరలను 8 వ వంతు తగ్గించాలి. (6) తాలూకాలో ఒక సాంకేతిక విద్యాలయాన్ని తెరువాలి. (7) అతి దీనావస్థలోవున్న చేనేత కుటుంబాలకు కుటుంబ సంభ్యనుబట్టి ధాన్యం ఉచితంగా సప్లయి చేయాలి.

మంత్రిగారు మెమోరాండం చదువుకొని "అంతా బాగానేవుంది కాని మాము చేయగల్గింది ఏమీలేదని సెలవిచ్చారు. త్వరపడకూడదని ఆస్మే వాటంతటవే గడ్డుపరిస్థితులు తొలగిపోతాయని ఆస్మే స్పష్టి వెలిబుచ్చారు. చేనేత కార్మికుల పరిస్థితులు బాగుచేయుటకు మాము ప్రయత్నిస్తూంటే - సమ్మెలుచేసి మమ్మల్ని ప్రయత్నాలు చెడగొడుతున్నారని లేని పోని ఆరోపణలుచేసి కార్మికులలో కార్మికులకు చీలికలు కల్గించుటకు కూడా మంత్రిగారు ప్రయత్నించారు. మంత్రిగారి సమాధానాన్ని కార్మికులలో తీవ్ర అసంతృప్తిని కల్గించింది.

హైద్రాబాద్ ప్రభుత్వం ప్రజా నాయకులను వెంటనే విడుదల చేయాలి

భువనగిరి, మార్చి 11

నిన్న సాయంకాలం భువనగిరిలో తెలంగాణా బోర్డులుంచేలో ఆమంచర్లను రావు పల్లి సీతారామయ్య వర్ధంతిసభ శ్రీ బోరంచర్ల రావుగారి అధ్యక్షతను జరిగింది. మంచికంటి నరసింహారావు, రామిళ్ళ వెంకట్రామయ్య, వ్యవసాయకార్మిక సంఘం కార్యదర్శి శ్రీ ఎం. నారాయణరావు గార్లు సభలో ప్రసంగించారు. త్వరలో జరగబోయే అఖిల భారత మహాసభను జయప్రదంగా జరపాలని శ్రీ కృష్ణస్వామిగారు యువకులను కోరారు. శ్రీ బి. వెంకటస్వామిగారు ప్రసంగించిన పిదప నూతన కార్యవర్గం ఎన్నికలు జరిగాయి. శ్రీ లక్ష్మయ్య ముదిరాజు గారిని అధ్యక్షులుగానూ, శ్రీరాములు గారిని కార్యదర్శిగానూ సమావేశంవారు ఎన్నుకొన్నారు. వీరుగాక పది గురుతో కార్యనిర్వాహక సంఘం మోనం.

తెలంగాణా

శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో పాఠశాలసంఘం మహాసభలు ఈ నెల 11వ తేదీ రాత్రి తెలుగాంధ్రలో శ్రీ ఉప్పాన రామలింగయ్యగారి అధ్యక్షతను సభ జరిగింది. శ్రీ బి. వెంకటసుబ్బారావు గారు కాంగ్రెసుప్రభుత్వం పాఠశాలలపట్ల ప్రభుత్వం చాపించవలసిన ఆకర్షణ తగ్గించి ముచ్చటించారు.

కందికల్ బొగడలో ముదిరాజసంఘ సమావేశం

హైద్రాబాద్, మార్చి 16

కందికల్ బొగడ అనే గ్రామంలో శ్రీ ఆర్. కేశవులుగారధ్యక్షతను ముదిరాజ సభ జరిగింది. సాంఘిక, ఆర్థిక, సాంస్కృతి రంగాలలో వెనుకబడి వున్న ముదిరాజ యువకులు పురోగమించాలని ఉద్బోధిస్తూ సంఘప్రధాన కార్యదర్శి శ్రీ కే. నారాయణరావు గారు సభలో ప్రసంగించారు. త్వరలో జరగబోయే అఖిల భారత మహాసభను జయప్రదంగా జరపాలని శ్రీ కృష్ణస్వామిగారు యువకులను కోరారు. శ్రీ బి. వెంకటస్వామిగారు ప్రసంగించిన పిదప నూతన కార్యవర్గం ఎన్నికలు జరిగాయి. శ్రీ లక్ష్మయ్య ముదిరాజు గారిని అధ్యక్షులుగానూ, శ్రీరాములు గారిని కార్యదర్శిగానూ సమావేశంవారు ఎన్నుకొన్నారు. వీరుగాక పది గురుతో కార్యనిర్వాహక సంఘం మోనం.

పాణ్యం రైల్వేస్టేషనులో తగుసౌకర్యాలుకల్గించాలి

పాణ్యం, మార్చి 18

కర్నూలుజిల్లా పాణ్యంగ్రామంలో కర్నూలుజిల్లా కృషికర్ పార్టీ కార్యకర్తల అధ్యక్షతను నేటి మధ్యాహ్నం రైల్వే ప్రయాణికుల సభ జరిగింది. సభకు శ్రీ అచ్యుత గురుమయ్య శ్రేష్ఠి గారు ప్రారంభించారు. పాణ్యం రైల్వే స్టేషనులో సరిగ్గా దీపాలు వుండవని, ప్లాటుపారం నీళ్ళు దొరకవని, విజయవాడ నుంచి కర్నూలు వచ్చే ప్రత్యేక రైలు, పాణ్యంకేంద్రమున పాణ్యం గ్రామంలో ఆగడంలేదని, ఈ ప్రాంతాలు యిబ్బందులను ప్రభుత్వంవారు అధికారులు దూరుకోవాలని సమావేశంవారు తీర్మానించారు.

మధ్యాహ్నం నిషేధవిధానం విఫలమైందని ప్రాబల్యతీవ్రతను గుర్తించి దీనిని పూర్తిగానూలని ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం ఆమోదించబడింది.

అగ్ని ప్రమాదం

నిడమర్రులో 13 ఇండ్లు దహనం

నిడమర్రు, మార్చి 20

గుంటూరు తాలూకా నిడమర్రులో నిన్న మధ్యాహ్నం అగ్ని ప్రమాదం సంభవించింది. 14 ఇండ్లు కాలిపోయి 2 పశువులు, సుమారు పదకొండువేల రూపాయల ఆస్తి నష్టమైనట్లు అంచనా వేస్తున్నారు.

కొరరపర్రు

కొరరపర్రు భోస్లే హైస్కూల్‌లో ఈ నెల 10వ తేదీన హిందీప్రచారసభవారి పరీక్షలు జరిగాయి. ప్రధానోపాధ్యాయులు శ్రీ యల్లాంజి గోపాలస్వామిగారు అధ్యక్షులు అయ్యారు. శ్రీ నూతలపాటి వెంకటరావుగారు కార్యక్రమాన్ని కార్యదర్శిగా నిర్వహించారు.

విజయవాడ సమీపంలో లారీల ప్రమాదం

రెండు ఎద్దులబండ్లను ఢీకొనగా బండిమనిషి, ఎద్దూ మరణం

విజయవాడ, మార్చి 21

విజయవాడ సమీపంలో నిడమానూరు గ్రామంవద్ద విజయవాడ – ఏలూరుకోడ్డుపై 2 లారీలు ఎద్దుల బండ్లను ఢీకొన్న కారణంగా బండితోలే మనిషి, రెండోబండి ఎద్దు వెంటనే మరణించడం, బండ్లు ముక్కలు ముక్కలు కావడం జరిగింది.

గతరాత్రి సుమారు 9 గంటలవేళ నిడమానూరు వంతెన సమీపంలో (1870 నెంబరుగల యం. డి. కె.)లారీ దాని వెనుకనున్న (334 హెచ్. వై.టి.) బ్రేకులుకూడాలేని మరొకలారీ ఒకతొటి యూకులబండిని ఢీకొన్నఫలితంగా బండి బోర్లపడి ఒకఎద్దువెంటనేచనిపోయింది. అంతెట డ్రైవరు ఆలారీని రెండోవైపుకు తిప్పి బుద్ధవరం గ్రామానికి పోతున్న సరుకులబండిని ఢీకొనడం జరిగింది. దానితో ఆబండి బోల్తాపడి బండితోలుతూన్న మల్లంపల్లి రాఘవులు 28 సం॥ వయస్సు, వెంటనే మరణించాడు. బండి ముక్కలై సరుకు చెల్లాచెదురైంది.

దానితో డ్రైవర్లు పరారుఅయ్యారు. కాని కొంతసేపటికి విజయవాడనుండి కొందరు మెకానిక్కులు చిన్నకార్లూ అక్కడకువచ్చి ఒక లారీని మరమ్మతు చేసి తీసుకుపోయారు. రెండోలారీ ప్రమాదం జరిగిన ప్రదేశంలోనే వున్నది. కేసు లేకుండా మాపుచేసుకోడానికి యజమానులు తీవ్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

అగ్ని ప్రమాదం

నిడమర్రులో 13 ఇండ్లు దహనం

నిడమర్రు, మార్చి 20

గుంటూరు తాలూకా నిడమర్రులో నిన్న మధ్యాహ్నం అగ్ని ప్రమాదం సంభవించింది. 14 ఇండ్లు కాలిపోయి 2 పశువులు, సుమారు పదకొండువేల రూపాయల ఆస్తి నష్టమైనట్లు అంచనా వేస్తున్నారు.

కొరరపర్రు

కొరరపర్రు భోస్లే హైస్కూల్‌లో ఈ నెల 10వ తేదీన హిందీప్రచారసభవారి పరీక్షలు జరిగాయి. ప్రధానోపాధ్యాయులు శ్రీ యల్లాంజి గోపాలస్వామిగారు అధ్యక్షులు అయ్యారు. శ్రీ నూతలపాటి వెంకటరావుగారు కార్యక్రమాన్ని కార్యదర్శిగా నిర్వహించారు.

(2 వ పేజీ తరువాయి)

నా అభిప్రాయంలో యీ (ఏ) రూలు అక్రమం, అన్యాయం. డబ్బివ్వకుండా పనిచేయించుకోవడానికే యీ రూలు పుట్టింది. దీనిని రద్దుచేయాలి.

7 గురు రోగులకు ఒకనర్సు ఉండాలని రూలు. కాని ఎక్కడా ఇదిఅమలు జరగడం లేదు.

డి. యం. వోలుగా ప్రమోట్ చేయడంలో అన్యాయాలు జరిగాయి. సీనియారిటీ నిర్లక్ష్యం చేయబడింది. ఆర్థికమంత్రి ప్రశ్నోత్తరాల కాలంలో యీ సమస్య వచ్చినపుడు అనవసరంగా జోక్యంకలిగించుకున్నారు.

శ్రీ భద్రం: ఈశాఖ విషయం చర్చకురాగానే విశ్వనాథంగారికి ఎందుకనో తనకోపం వస్తుంది.

సీనియారిటీ లిస్టులో వైనున్నవారిని అలక్ష్యంచేసి 10 మందికి డి. యం. ఓ. పుక్యోగం యిచ్చారు. 1947 నుంచీ యిది సాగుతుంది. తనకు ఇష్టంయిన వారిని తమకు కావలసిన వారిని ఆఖరుకు తమ కులం వారిని ప్రమోట్ చేస్తున్నారు. ఇది అక్రమం. ఉద్యోగాలవిషయంలో మంత్రిమండలిలోనే గుద్దులాట లున్నాయి. మెడికల్ సైన్సెస్‌లో బిషయం 2 నెలలనుంచి పెండలుగుతోండి ఇప్పుడు మంత్రులమధ్య కొలిక్కిరాలేదు. మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ ఒక పార్టీవాడు, లోకల్ గవర్నమెంటు ఇన్ స్పెక్టరు మరొక పార్టీవాడు, పంచుటమని రాజీపడ్డారు.

ఇరుగులో న్యాయం, సిద్ధాంతం అంటూ యేమీ లేదు. ఎవ్వడో ఒకన్నవాడు చూపం చుండి బ్రహ్మశ్రీ మంత్రి స్థానం చుట్టూ పడుతుంటాడని కొచ్చికిస్తు వాడనే" అంటూ శ్రీ భద్రంగారు వెర నిరాశాలాపాలు ఆక్షేపణగా ప్రసంగించారు.

తెరిచిలో

మార్చి 24 బుధవారం

విజయవాడ : (357.1 మీటర్లలో) ఉదయము :	మద్రాసు (బి) : (270.3 మీటర్లలో (ఉదయము)	హైదరాబాద్: (411.0 మీటర్లలో (ఉదయము)
6-55 స్వాగతం;	6-55 స్వాగతము	6-55 సుప్రభాత్;
7-0 (తె. వా.);	7-0 (తె. వా.);	7-0 (తె. వా.);
7-15 ఉదయగానం;	7-15 ఉదయగానము;	7:15 శా స్త్రీయసంగీతం;
7-30 మద్రాసు వలె;	7-30 వీణ;	7-45 భజన్;
8-0 (ఆం. వా);	12-0 కార్మికులకు	8-0 (ఆం. వా.);
1-0 మద్రాసు వలె;	1-0 గీతమాలిక;	8-15 (హిం. వా.);
1-40 (హిం. వా);	1-30 (ఆం. వా);	8-30 ఫ్యాన్;
1-50 (తె. వా.);	1-40 గీతమంజరి;	12-30 విస్తా;
4-0 వాద్యసంగీతం;	1-50 (తె. వా.);	12-50 (ప్ర. వా.);
5-30 వయొలిన్;	5-30 సితార్;	1-50 (తె. వా.);
6-0 సంగీత శిక్షణ;	6-15 వయొలిన్;	5-30 వయొలిన్;
6-15 స్టూనిక ప్రకటనలు;	6-30 గ్రామసీమ;	6-0 'పిచ్చకూళ్ళు'డూమా చిత్రం, రచన : ఆదుర్ది
6-20 కె. ఎల్. వైగల్;	6-40 గానసుధ;	6-30 టి. నూర్యకుమారి;
6-30 గ్రామసీమ;	7-0 (తె. వా.);	6-45 గ్రామసీమ;
7-0 (తె. వా.);	7-15 గ్రామసీమ;	7-0 (తె. వా.);
7-15 గ్రామసీమ;	7-30 జంత్రసమ్మేళనం;	7-15 గ్రామసీమ;
7-30 గానసుధ;	9-0 (ఆం. వా);	7-45 (ప్ర. వా);
8-0 సూచిక.	9-45 గానలహరి;	8-50 ఫ్యాక్;
సంగీత సాహిత్యము	10-30 సమాప్తి.	9-0 (ఆ. వా.):
8-30 వయొలిన్;

యూరప్‌కూటమి పథకం శాంతికి భంగకరం

ఆరు యూరప్‌దేశాల పార్లమెంటుప్రతినిధుల సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం.

పారిస్, మార్చి 21

అమెరికా నాయకత్వాన పశ్చిమ రాజ్యాలు తలపెడుతూన్న 'యూరప్ రక్షణకూటమి, యూరప్ సైన్యనిర్మాణ' పథకాలు శాంతికి ఏమాత్రమూ దోహదకరంకావు సరికదా, తూర్పు - పశ్చిమ రాజ్యాలమధ్య సంప్రతింపులకుఅవకాశం లేకుండాచేసి, జర్మనీ శాంతియుత ఏకీకరణకు తీరని ప్రతిబంధకాలు కలిగించగలవని, ఆరు యూరప్‌దేశాల పార్లమెంటు ప్రతినిధులు ఇక్కడ జరిపిన సమావేశం తీర్మానించింది.

ఫ్రాన్సు, ఇటలీ, పశ్చిమజర్మనీ, బెల్జియం, హాలెండు, లుక్సెంబర్గు దేశాల ప్రతినిధులూ, బ్రిటిష్ పరిశీలకులూ ఈ సమావేశంలోపాల్గొన్నారు.

ఇటలీనుండి వచ్చిన హామపక్ష సోషలిస్టుపార్టీ నాయకుడయిన పీట్రో నెన్నీని ఫ్రెంచి ప్రభుత్వం ఫ్రాన్సును వదిలిపొమ్మని మొదటి అభ్యంతరం చెప్పింది. కాని, సమావేశానికి వచ్చిన ప్రతినిధి వర్గాలన్నీ కలిసి ఈచర్యను తీవ్రంగా ఖండించే సరికి ఫ్రెంచి ప్రభుత్వం తన ఉత్తరువును ఉపసంహరించుకోక తప్ప లేదు.

తూర్పు పశ్చిమ దేశాలమధ్య సంప్రతింపులకు అవకాశం లేకుండా చేయడం మాత్రమే కాకుండా, 'యూరప్‌రక్షణ కూటమి' నిర్మాణమే జరిగినట్లయితే జర్మనీ సైనిక తల్వా పునర్విజృంభణ తప్పదని కూడా ఈ సమావేశ తీర్మానం స్పష్టం చేసింది. అది జరక్కుండా వెయ్యడాని కంటూ యూరప్ కూటమి ప్రణాళికలో ఉన్న 'హామీ' లన్నీ బుట్టదాఖలు కావాలని ఈతీర్మానం ఖండించింది.

జర్మనీ శాంతియుత ఏకీకరణ, స్వేచ్ఛాయుత ఎన్నికలు, జర్మనీ ఆస్ట్రియా దేశాలతో శాంతి సంధి, యూరప్ సమిష్టిభద్రత, అన్ని దేశాల నిరాయుధీకరణ మొదలైన వివిధ అంతర్జాతీయ సమస్యల పరిష్కారానికి బెర్లిన్‌లో అగ్రరాజ్యాల సమావేశాన్ని తిరిగి ప్రారంభించాలని ఈ తీర్మానం కోరింది.

"ప్రపంచ రంగంలో జర్మనీ సముచిత స్థానాన్ని అలంకరించాలంటే మార్గం ఇదేగాని, జర్మనీ పునరాయుధీకరణ ఎంతే మాత్రం కాదు"ని ఈ తీర్మానం స్పష్టం చేసింది.

వాకౌట్

(1 వ పేజీ తరువాయి)

శ్రీ పల్లలమర్రి : స్పీకరు వాదనను అంగీకరిస్తే అది చాలా తీవ్రమైన ఫలితాలకు దారి తీస్తుంది.

శ్రీ నాగిరెడ్డి : స్పీకరు తీర్మానం పైన తీర్పుయిచ్చారు. దాన్ని కాదనడం లేదు. కాని ఇప్పుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు తెచ్చిన పాయింట్ ఆఫ్ ఆర్డర్ పైన తీర్పు యివ్వవలసివుంది.

ముఖ్యమంత్రి : స్పీకరు తీర్పు ఇంతకుముందే యిచ్చారు. ఒకసారి కాదు రెండుసార్లు యిచ్చారు. ఇప్పుడింక ఇవ్వవలసిన అవసరంలేదు.

శ్రీ పిల్లలమర్రి : ఈ పాయింట్ ఆఫ్ ఆర్డరుమీద ఇంకా తీర్పు ఇవ్వలేదు.

ముఖ్యమంత్రి : అవును దానిమీద కూడా రెండుసార్లు తీర్పుయిచ్చారు.

స్పీకరు : నేనివ్వవలసిన తీర్పు ఇందాకానే యిచ్చాను ఇక ఇప్పుడు రెండవ తీర్పేమిటి?

శ్రీ నాగిరెడ్డి : మీరు సభ్యుని ప్రవర్తనను గురించిచేసిన వ్యాఖ్యాన భాగాలను తొలగించాలి. ఆ భాగాలు ఆక్షేపణీయంగా వున్నాయి.

స్పీకరు : పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారి పాయింట్ ఆఫ్ ఆర్డరునుకూడా తిరస్కరిస్తున్నాను.

మంత్రుల బహిష్కారం

శ్రీ నాగిరెడ్డి : ఇందుకు మా ఆక్షేపణ తెలుపుతున్నాం. ఆక్షేపణ సూచనగా మేం శాసనసభ నుంచి నిష్క్రమిస్తున్నాం.

ముఖ్యమంత్రి : నాగిరెడ్డిగారు స్పీకరు తీర్పుపై తీర్పు యిస్తారా ఇవ్వరా అని ఆజ్ఞాపిస్తున్నారు.

శ్రీ నాగిరెడ్డి: నేను స్పీకర్ను ఆజ్ఞాపించడంలేదు. స్పీకరుగారు చేసిన వ్యాఖ్యలు తప్పుదువి అని మాత్రమే నేనంటున్నాను. వాటిని తొలగించాలని కోరుతున్నాను అంతే.

ముఖ్యమంత్రి : అయితే అలాగ ఎన్నిసార్లు కోరుతారు.

శ్రీ నాగిరెడ్డి : పదిసార్లు అయినా సరే కోరుతాను.

ఇలాగ నాగిరెడ్డిగారు నిల్చునిసమాధానంచెప్పతున్నారు. ప్రకాశంపంతులు గారులేచి నాగిరెడ్డిగారిని అడ్డు సవాళ్లు వేస్తున్నారు. ఆ దశలో ఉప ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు ఉద్రేకం పట్టలేక ఒక సభ్యుడు లేచి నిలబడివుండగా ఇంకొకరు లేచారాదనే నూత్రాన్ని కూడా పాటించకుండా లేచి నిలబడి మాట్లాడడం ప్రారంభించారు.

"స్పీకర్‌ని నాగిరెడ్డిగారు ఆజ్ఞాపిస్తున్నారు. ఇది ఆజ్ఞాపించడం కాకపోతే మరేమిటి" అని ఆయన అన్నారు.

శ్రీ నాగిరెడ్డిగారు మాట్లాడుతూ "ఆజ్ఞాపిస్తున్నది మేముకాదు మీరే" అని అన్నారు.

శ్రీ నాగిరెడ్డిగారూ సంజీవరెడ్డి కొంచెంసేపు లేచించి మాట్లాడారు.

ఇలాగ కొంతే వాగ్వివాదం జరిగిన మీదట ప్రతిపక్ష సభ్యులందరూ శాసన సభనుంచి నిష్క్రమించారు.

ఈ నిష్క్రమణంలో ఒక మ్యూనిస్టు సభ్యులూ, స్వతంత్రులూ, ప్రజాసోషలిస్టు, కృషికార్‌లోక్ పార్టీ సభ్యులందరూ పాల్గొన్నారు. కాంగ్రెసు సభ్యులైన శ్రీ శివశంకరరెడ్డిగారు, శ్రీ వెంకట సుబ్బయ్యగారుకూడా నిష్క్రమణంలో పాల్గొన్నారు.

ప్రజాసోషలిస్టుపార్టీ నాయకులు శ్రీ పూసపాటి విజయరామ గజపతిరాజు గారు ఈ వాదన జరుగుతున్నప్పుడు శాసనసభలోలేరు. ఆయన తర్వాతవచ్చి సభ్యుల హక్కులరక్షణ విషయంలో జరిగిన అన్యాయానికి తాము కూడా ఆక్షేపణ తెలిపారు. ఈనిష్క్రమణంలో తమపార్టీ వారు కూడా మనస్ఫూర్తిగా పాల్గొంటున్నట్లు ప్రకటించి, ఆయన కూడా సభ వీడి వెళ్లారు.

తూర్పు సభలో చర్చ

ప్రతిపక్ష సభ్యులందరూ సభనుంచి నిష్క్రమించగా ఖాళీ అయిన స్థానాలలో తిరిగి అధికారపక్ష సభ్యులు తమ స్థానాలను ఆక్రమించుకున్నారు. ఆ తర్వాత ఈ క్రింది తీర్మానంపై చర్చ ప్రారంభమయింది.

"ఈ సభ ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం తూర్పు బెంగాల్ ప్రభుత్వంతో ఆర్థిక సంబంధాలు ఏర్పరచుకోవడానికి తగిన ఏర్పాట్లు చేయాలని సిఫారసు చేస్తుంది."

ఈ తీర్మానంపై చర్చ ప్రారంభమయిన తర్వాత ముఖ్యమంత్రి శ్రీ టి. యన్ వెంకటసుబ్బారెడ్డి, కె. వరదాచారి, సందా నారాయణప్ప, క్రోవి రామయ్యచౌదరి, జి. నాగభూషణం, గాన్లు అనుబంధ సవరణలపై ప్రసంగించారు. వీటిపైన ఓటింగు ఈ పాటి వేళ 27 వ తేదీన జరుగుతుంది.

అచ్యుతన్ కేరళ శాసనసభలో ప్రసంగిస్తూ

తిరువనంతపురం, మార్చి 21

కేరళ శాసనసభలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతన్ ఈ రోజు ఈ క్రింది విధంగా ప్రకటించారు.

"ఈ సభలో 30 మంది సభ్యులు మాత్రమే మిగిలారు. ఈ 30 మందిగల సభలోనే ఆర్థికమంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు బడ్జెటు ఆమోదం పద్దులపై చర్చ ప్రారంభించారు. కాంగ్రెసు సభ్యులైన శ్రీ టి. యస్ వెంకటసుబ్బారెడ్డి, కె. వరదాచారి, సందా నారాయణప్ప, క్రోవి రామయ్యచౌదరి, జి. నాగభూషణం, గాన్లు అనుబంధ పద్దులపై ప్రసంగించారు. వీటిపైన ఓటింగు ఈ పాటి వేళ 27 వ తేదీన జరుగుతుంది.

విశాఖ మునిసిపల్ ప్రతిపాదిక

(3 వ పేజీ తరువాయి)

50 వేలు పోయినా యింకా మిగులు తుంది. ఈవిధంగా కొన్ని పథకం లాభసాటిదేనని చెప్పవచ్చుతోంది.

ఏలక్ట్రిక్ సప్లయి కార్పొరేషన్

2. విశాఖపట్నం ఎలక్ట్రిక్ సప్లయి కార్పొరేషన్‌ని ప్రభుత్వం చేయాలని, గట్టిగా కోరుతూ మునిసిపాలిటీ దాని నిర్వహణ బాధ్యతను స్వీకరించవచ్చని తెలియజేస్తూ కార్పొరేషన్ ప్రభుత్వానికి పంపేందుకు మరొక తీర్మానం ఆమోదించబడింది. ప్రస్తుతం వున్నట్లు సైవేటు మేనేజిమెంటుక్రింద వుండడానికి మున్సిపాలిటీ యే మాత్రమూ సుముఖంగా లేదు.

ప్రస్తుతం మునిసిపాలిటీ 900 లైట్లకు లైటుకి సెలకరు 3 లు చొప్పున యేటా రూపాయలు 32 వేలు కార్పొరేషనుకి చెల్లించాలిసి వస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వమే గనుక తీసుకుంటే నిర్వహణఖర్చులు తక్కువ అవుతాయి, సైగా మున్సిపాలిటీ ప్రభుత్వానికి లైటుకు సెలకు రూ 1-8-0 చొప్పున మాత్రమే చెల్లించుకోవచ్చు. ఇందువల్ల యిప్పుడు ఖర్చుచేసే రూ 32 వేలకు మరొక రూ4 వేలు కలిపితే 2000 లైట్లు మొత్తం యేర్పర్చవచ్చు. ఇది మున్సిపాల్టీకి ఖర్చు తగ్గడం దృష్ట్యానూ, ప్రజల అవసరాలను మరింత తీర్చడం దృష్ట్యానూ మున్సిపాలిటీకి సదుపాయకరంగా, లాభసాటిగావుంది.

గత సంవత్సరం కార్పొరేషన్ నిర్వహణలో దుర్వినియోగం జరిగి దివాళా తీసే పరిస్థితుల్లో కాంట్రాక్టరు ఆ నిర్వహణ బాధ్యతను స్వీకరించడం జరిగింది. ఆ తర్వాత యిప్పటి వరకూ అలానే జరుగుతోంది. దీనితో యీ సంస్థ నిర్వహణ మున్సిపాలిటీ తీసుకోవాలా, రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా తీసుకోవాలా అనే సమస్య యేర్పడింది.

మున్సిపాలిటీ తీసుకోవడం అంటే నేలని పోయేది నెత్తికి రాసుకోవడమే ననీ, తలకు మించిన నిర్వహణ ఖర్చులు, ప్రత్యేకంగా మరొక అప్పు తేవడం, దానిని తీర్చే భారీ మొదలైన భారమంతా భరించవలసి వుండటంచేతనే మున్సిపాలిటీ సుతరామూ అంగీకరించడం లేదని.

మార్కెటు ఏర్పాటుపై చర్చ

8. పట్టణంలోని ఒక పేట అయిన అల్లిపురములో వుంటూన్న కోదండ రామస్వామి దేవాలయానికి ఆదాయాన్ని వున్న పైర్తేటు మార్కెటుగాక మరొక ప్రయివేటు మార్కెటు పాతెయ్యడానికి ఒకరు ఆర్జి పెట్టుకొన్నవిషయమై జరిగిన చర్చలో కాన్సిలరు అడ్వొకేటు శ్రీ కందాళ సర్వేశ్వర శాస్త్రిగారికి, మాజీమైనర్, అడ్వొకేట్ శ్రీ మద్ది పట్టాభిరామిరెడ్డిగారికి తీవ్రవాగ్వాదం చెలరేగింది. ఈసమస్య వెనకాల కులకక్షలుకూడా వున్నాయని తెలుస్తోంది. మున్సిపల్ కౌన్సిల్‌లో కొత్తమార్కెటుపై లైసెన్సు యివ్వడం విషయం యీగోజున చర్చకువచ్చినా మార్కెటుమాత్రం ఫిబ్రవరి 18 వ తేదీ నుండే పనిచేస్తోంది. కొత్తమార్కెటు పక్షాన శ్రీ శాస్త్రిగారు, పాతమార్కెటు వారిపక్షాన శ్రీ కోదండ రామస్వామి వారిఆలయ ధర్మకర్త శ్రీ యం.ఎ. రెడ్డి చిట్టిబల్లలో కమ్యూనిస్టులు నడుపుతున్న యూనియన్‌కు పోటీగా జూట్ కార్మికసంఘం పెట్టి నడిపిన ఘనుడు) శ్రీ యం.పట్టాభిరామిరెడ్డిగారు కొమ్ము కాశారు.

చివరకు ఓటింగు జరిగింది. 18 గురు కొత్తమార్కెటుకు లైసెన్సు యివ్వాలనీ, 5 గురు ఆక్కర్లేదనీ, 4 గురు తటస్థంగానూ ఓటు వేశారు. దానితో కొత్త మార్కెటుకు లైసెన్సు యివ్వలబడింది.

కమ్యూనిస్టు కౌన్సిలరు శ్రీ విజయకుమార్, మరొక ముగ్గురూ తటస్థంగా వుండిపోయారు. ఈ సమస్య వెనకాల నున్న మతాకక్షలకి దూరంగా వుండడమే వీరి తటస్థతకు కారణం.

---

30 మంది సభ్యులు మాత్రమే మిగిలారు: ఈ 30 మందిగల సభలోనే ఆర్థికమంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు బడ్జెటు ఆమోదంపద్దులపై చర్చ ప్రారంభించారు. కాంగ్రెసు సభ్యులైన శ్రీ టి. యస్ వెంకటసుబ్బారెడ్డి, కె. వరదాచారి, సందా నారాయణప్ప, క్రోవి రామయ్యచౌదరి, జి. నాగభూషణం, గాన్లు అనుబంధ పద్దులపై ప్రసంగించారు. వీటిపైన ఓటింగు ఈ పాటి వేళ 27 వ తేదీన జరుగుతుంది.

పార్ట్ - అమెరికా సైనిక సంధి

తూర్పు బెంగాల్ విద్యార్థుల నిరసన

ఢాకా, మార్చి 21

యూనివర్సిటీ హాస్టళ్ళు, కాలేజీ యూనియన్ల ఉపాధ్యక్షులు, కార్యకర్తుల సమావేశంలో పాక్ - అమెరికా సైనిక సంధిని నేడు తీవ్రంగా విమర్శించారు.

పాక్ - అమెరికా సైనిక సంధిని గురించి సైతం విద్యాసంస్థలు చర్చలుజరిపి తమ అభిప్రాయాన్ని పత్రికలకు సంయుక్త ప్రకటన చేయవలసిందిగా మీను కోరారు.

రాజ్యాంగ విరుద్ధమైన ఆంక్షోళన సంబంధంలో 1952 ఫిబ్రవరి నుండి అరెస్టుచేయబడిన వారందరినీ విడుదల చేయాలనికూడా ఒక ప్రత్యేక మెమొరాండంను సమర్పించడానికి నిశ్చయించుకొన్నారు.

వీరంతా ఇదివరకే తూర్పుబెంగాల్ గవర్నరును కలుసుకొని ఈవిషయమై చర్చించారు.

తూర్పు బెంగాల్‌లోని కాలేజీలన్ని టీచర్లకి ఒక విద్యార్థిసంఘం వీర్పరచడానికికూడా ఈ సమావేశం నిర్ణయించింది.

పాక్ ప్రధాని ప్రకటనకు లీగ్‌పర్గాలలో అసంతృప్తి

తూర్పు బెంగాల్ ఎన్నికలపై కరాచీలో ఎడతెరపిలేని రాజకీయ చర్చలు

కరాచీ, మార్చి 21

కరాచీలో నేడు రాజకీయ కార్యకలాపాల సందడి జోరుగావుంది. పాకిస్తాన్‌లో కొత్తపార్టీ ఏర్పడవచ్చుననీ, లేదా విభిన్నముఠాలు కొత్త కొత్తకలయికలు ఏర్పాటు చేసుకోవచ్చుననీ అభిజ్ఞవర్గాల వారంటున్నారు.

తూర్పు బెంగాల్‌లో ముస్లింలీగ్ ఓడిపోయినంత మాత్రాన పాక్ - రాజ్యాంగ నిర్ణయసభలో మార్పులు గాని, కేంద్ర మంత్రివర్గంలో మార్పులు గాని చేయవలసిన అవసరం లేదని నిన్న ప్రధాని మహమ్మదాలీ చేసిన ప్రకటనపై లీగ్ అనుయాయులలో విభేదా లేర్పడ్డాయి. కొందరు ముఖ్య లీగ్ నాయకులే మహమ్మదాలీ ప్రకటనతో ఏకీభవించడం లేదు.

తూర్పుబెంగాల్ ముఖ్యమంత్రి నూరుల్ అమీన్ పాక్ రాజ్యాంగ నిర్ణయసభకు రాజీనామా ఇస్తానని తెలియజేసినట్లు పత్రికలు ప్రకటించాయి.

గత రెండు దినాలుగా వివిధ ముస్లింలీగ్ నాయకులు ఎడతెరపి లేకుండా చర్చలు సాగించుతున్నారు. లీగ్‌ను వదలిపెట్టాలా? లేక లీగ్‌లోపలే వుండి దానిని సంస్కరించాలా అని వీరు ఆలోచిస్తున్నారట.

సింధు ముస్లింలీగ్ నాయకుడు కుహ్రోలసలో ఇలాంటి సమావేశం జరిగింది. దీనికి పాక్ పంజాబ్ గవర్నర్, మాజీ ముఖ్యమంత్రులు హరూన్, కాజీఫజ్లుల్లాలు హాజరయ్యారు.

విశ్వ సంఘటన నాయకులు కుహ్రో వచ్చి ఇదివరకే ఇక్కడికివచ్చి రాజకీయ సంప్రతింపులు కొనసాగించుతున్నాడు.

రాజ్యాంగ నిర్ణయసభనుం రద్దుచేయాలని సుహ్రావర్దీ కోరుతున్నాడు. కొందరు లీగు సభ్యులిందుకు సుముఖంగా వున్నారు. కాని లీగ్ కార్యవర్గం, రాజ్యాంగ నిర్ణయసభకు తూర్పు బెంగాల్‌లోని లీగ్ సభ్యులు రాజీనామా ఈయనవసరం లేదని, ఈయపలదని అదేశించారు. రాజ్యాంగ నిర్ణయ సభలోని 76 గురు సభ్యులలోను తూర్పు బెంగాల్‌వారు 43 గురు.

సభ్యిన పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి లీగ్ నాయకుడూ అయిన దౌలతానా ఇలా ప్రకటించాడు.

"ప్రస్తుత లీగునాయకత్వం సరియైనదికాదు. పాకిస్తాన్ ఐక్యతకోసం తక్షణం రాజకీయ ఆలోచన, కార్యక్రమమూ మనకు ముఖ్యంగా అవసరం."

కార్మికులకూ, పోలీసులకూ ఘర్షణ

అగ్గిపెట్టె ఫ్యాక్టరీ కార్మికుల సమ్మె సందర్భంలో

కరాచీ, మార్చి 21

తూర్పు బెంగాల్‌లోని ఖుల్నాలో అగ్గిపెట్టె ఫ్యాక్టరీ కార్మికులు సమ్మె చేస్తున్నారు. సమ్మెచేస్తున్న కార్మికులకూ, పోలీసులకూ ఘర్షణ జరిగిన ఫలితంగా అనేకమంది గాయపడ్డారు. 36 గురు కార్మికులకూ, 17 గురు పోలీసులకూ గాయాలు తగిలాయట. 8 గురుని పోలీసులు అరెస్టు చేశారు.

పార్లమెంటు సభ్యులమెమొరాండం

(1 వ పేజీ తరువాయి)

సాగుకు అందని భూమి 80 లక్షలు ఎకరాలు,

సాగుకు పనికివచ్చే బంజరు 10 లక్షలు ఎకరాలు.

ఒక్క సంవత్సరం మించకుండా పడావుగావున్న భూమి 1 కోటి, 50 లక్షలు ఎకరాలు.

సాగుఅవుతున్న భూమి 2,24,74,405 ఇందులో కాలువక్రింద సాగౌతూన్న భూమి 2,80,763 ఎకరాలు.

ఆంధ్ర, తెలంగాణాలలో మిక్కుటంగావున్న జల, విద్యుత్ సహజ సంపదలను అభివృద్ధి చేసేందుకుగాను, మేపించే యీక్రింది సూచనలను, భారత ప్రభుత్వం, ఆలోచించి అమలు చేయాలని కోరుతున్నాం.

సూచనలు

1. ఇరిగేషన్ సౌకర్యాల అభివృద్ధి కోసమని, ఆంధ్ర ప్రభుత్వం భారత ప్రభుత్వాన్ని 200 కోట్ల రూపాయల ఋణ మిమ్మని కోరినట్లు తెలియవస్తోంది. ఆంధ్ర ప్రభుత్వం కోరిన యీ మొత్తాన్ని అప్పుగాగాని, గ్రాంటుగాగాని, లేక అప్పు, గ్రాంటులుగాగాని యిచ్చి, యీ మొత్తాన్ని చాల సెమ్మగిగా రాబట్టుకోవాలనీ, అప్పుడే ఆంధ్ర ప్రభుత్వం వివిధ ప్రాజెక్టులను నిర్మించగలుగుతుందనీ మావిన్నపం.

2. కృష్ణానది ప్రాజెక్టునుగూడా ప్రథమ పంచవర్ష ప్రణాళికలోచేర్చి, వెంటనే నిర్మాణాన్ని ప్రారంభించవలసిందిగా భారత ప్రభుత్వాన్ని మేము కోరుతున్నాం. ఈసందర్భంలో యీ క్రింది సూచనలను గమనించాలని కోరుతున్నాం.

(అ) ఈ పథకాన్ని అంచెలమీద అమలుచేస్తూ, నందికొండ; సిద్ధేశ్వరం ప్రాజెక్టులనుగూడ దీనికి జతచెయ్యాలి.

(అ) నందికొండ ప్రాజెక్టుతో పాటు, సిద్ధేశ్వరం ప్రాజెక్టుపనినికూడ ప్రారంభించి, యంత్రాలకూ, ఉద్యోగులకూ విసుగుబాటు కలగకానే వాళ్ళని సంవరసీ సిద్ధేశ్వరం ప్రాజెక్టు చనికి పెట్టాలి యించాలి.

(ఆ) కేంద్ర ప్రభుత్వమంత్రి శ్రీ జగజీవన్ రామ్ తెచ్చిమేసు పెట్టబడిన ఒకక్రయధాల యానికి ప్రారంభోత్సవం జరిపారు.

సింధు రాజకీయాలలో మలుపు: మంత్రి బర్తరఫ్, శాసనసభ వాయిదా

కరాచీ, మార్చి 21

సింధు పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి కాజీ అబ్దుల్ మన్నన్‌ను బర్తరఫ్ చేస్తూ సింధు గవర్నర్ నేడొక ప్రకటన చేశాడు. సింధు శాసన సభను కూడా వాయిదా వేస్తూ గవర్నర్ ప్రకటన చేశాడు.

మంత్రి బర్తరఫ్‌కు కారణాలను గవర్నర్ తెలియజేయలేదు. సింధు శాసన సభ మార్చి 29 వ తేదీన సమావేశం కావలసివుంది.

సింధు రాజకీయాలలో గతవారం రోజులనుండి సంక్షోభం ఏర్పడింది. సింధు శాసనసభలో 111 మంది సభ్యులున్నారు. పీర్ జాదా అబ్దుస్ సత్తార్ మంత్రివర్గాన్ని పడగొట్టాలని 62 మంది సభ్యులు కోరుతున్నారు. పాకిస్తాన్ ప్రధాని మహమ్మదాలీ ఈ విషయంలో జోక్యం కర్గించుకొని, బడ్జెటును ఆమోదించవలసిందిగా సభ్యులకు విజ్ఞప్తి చేశాడు. దానిపైవారు బడ్జెటును ఆమోదించారు.

మార్చి 26 వ తేదీన జరిగే లీగ్ పార్లమెంటరీ సమావేశంలో పీర్ జాదా సభ్యుల విశ్వాసాన్నైనా పొందాలి. లేదా కొత్త వారికి మంత్రివర్గం ఏర్పరచే అవకాశం అయినా ఈయాలి. కాని ఈ సమావేశాన్ని ఇప్పుడు ముఖ్యమంత్రి రద్దు చేశాడు.

బర్తరఫ్ చేయబడిన మంత్రి, మాజీ ముఖ్యమంత్రి కాజీ ఫజ్లుల్లా మేకల్లుడు.

కుహ్రో విమర్శ

సింధు మాజీ ముఖ్యమంత్రి, సింధు ముస్లింలీగ్ అధ్యక్షుడూ అయిన జి. యం. కుహ్రో గవర్నర్ చర్యను తీవ్రంగా ఖండించాడు. పీర్ జాదా మంత్రివర్గాన్ని నిలబెట్టే ప్రయత్నం ఇది అన్నాడు. పీర్ జాదాకు రాష్ట్ర అసెంబ్లీలో మెజారిటీ లేదనీ, గవర్నర్ చర్య అక్రమమూ, అపూర్వమూ అని కుహ్రో అన్నాడు.

గవర్నర్, ముఖ్యమంత్రుల చర్యలు ప్రజాతంత్ర విరుద్ధమని కుహ్రో విమర్శించాడు.

ఒక వారంరోజులక్రితం కోత తీర్మానం ద్వారా సింధ్ ముస్లింలీగ్ పార్లమెంటరీ పార్టీ సభ్యులు పీర్ జాదా మంత్రివర్గాన్ని కూలద్రోయ దలిచారు. ప్రధాని మహమ్మదాలీ జోక్యంవల్ల ఇది ఆగిపోయింది. మార్చి 26 న జరిగే సింధు ముస్లింలీగ్ అసెంబ్లీ పార్టీ లో నూతన ముఖ్యమంత్రిని ఎన్నుకోవచ్చునని వాద్దానం చేశారు. మార్చి 26వరకు మంత్రివర్గంలో మార్పులుండవని కూడా మహమ్మదాలీ వాద్దానం చేశాడు.

పార్టెప్రక్ విద్యార్థుల నిరాహార దీక్ష

మూడవ రోజు కొనసాగింపు

ఈయూర్యాను, మార్చి 21

డిటెయినీ చేయబడిన ఈయూర్యాను పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థులు సెమిస్టర్ పరీక్షలకు పంపబడనివ్వగా నిరాహార దీక్ష ప్రారంభించి నేటికి మూడు రోజులైంది. విద్యార్థుల పరిస్థితి చాలా తీవ్రసంగావుంది. విద్యార్థుల న్యాయమైన కోర్కెలను అంగీకరించవలసిందని ప్రిన్సిపాల్ గాని ప్రభుత్వ ప్రముఖులు చాలమంది కలుసుకుంటున్నారు. ఆంధ్ర ప్రభుత్వానికి అసెంబ్లీ ప్రతిపక్ష నాయకులు శ్రీ నాగిరెడ్డిగారికి టెలిగ్రాములివ్వబడినవి.

కుండా, వెంటనే పరిశీలన జరిపించాలని కోరుతున్నాం.

తరుగుప్రాంతాలలో ప్రణాళికలు

7. ఆంధ్రలోని తరుగు ప్రాంతాలలో 'శాశ్వతాభివృద్ధి' ప్రణాళికలకు కావలసిన గ్రాంటులను గురించి 28 ప్రణాళికలను సూచించేందుకు బదులుగా, 17 ప్రణాళికలనే ఆంధ్ర ప్రభుత్వం సూచించింది; అందులో శాండవ రిజర్వాయరు, తుంగభద్ర పంపింగ్ స్కీము, గుండ్లకమ్మ ప్రాజెక్టులు వదలి వేయబడ్డాయి. మిగతా వాటిన్నిటికి గూడ గ్రాంటు నివ్వాలని కోరుతున్నాం.

8. ఇవిగాక మరికొన్ని చిన్న ఇరిగేషన్ ప్రాజక్టులుగూడా వున్నవి. వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి కావలంచేనూ, వరదలు, ముంపులు, మురుగు పోవాలంచేనూ, కరువు, ఎర్రకల్వ, బుడమేరు ప్రాజెక్టులను ఏర్పరచాల్సివుంది. ఆంధ్రప్రభుత్వం యీ ప్రాజక్టులను ప్రారంభించేందుకు కావలసిన అప్పులతో, గ్రాంటులతో ప్రభుత్వం అందజేయ్యాలని కోరుతున్నాం.

9. గోదావరి డెల్టాలో నీటిని అదుపులోనుంచుటం కష్టంగావుంది. అందుచేత ధవళేశ్వరం దగ్గర ఒక రెయ్యరేటరు-రోడ్ - బ్రిడ్జిని నిర్మించాలని కోరుతున్నాం. తెవుతూ నర్సాపురాన్ని కోటిపల్లెనూ కలిపే రోడ్డు - బ్రిడ్జిలనునర్సాపురం, పసర్లపూడి, కోటిపల్లెలవద్ద నిర్మించవలసి వుంది.

10. గ్రామాలలో గూడ విద్యుత్తును కర్యాలను యేర్పరచేయుకూ, తరుగు ప్రాంతాలలో కట్టలు పోయించేందుకు కావలసిన గ్రాంటులు నివ్వాలని మేము గట్టిగా కోరుతున్నాం.

మా అభ్యర్థన

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల్లో వెను వెంటనే అత్యవసరంగా నిర్మించవలసిన అతి ముఖ్యమైన ప్రాజెక్టులను మాత్రమే ఈ మెమొరాండంలో మేము పేర్కొన్నాం. గతంలో అనేక కమిషన్‌లు నియమించబడినాయి. విపరంగా పరిశోధనలు జరిగాయి. అనేక ప్రతిపాదనలుకూడా ప్రభుత్వానికి సమర్పించబడ్డాయి. కాని ఇంతవరకూ చెప్పుకోదగ్గ ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టుగాని, ఒక్క విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుగాని నిర్మించడానికి పూనుకొన్న పాపాన పోలేదు. అందువలనే ఆంధ్రులో అత్యధిక ప్రాంతంలో నీటివసతులులేక బాధపడవలసివస్తున్నది. రాయలసీమలాంటి ప్రాంతాలు తరచు కరువు కాటకాలతో మృత్యుయాత్రలు పడుతూనే ఉన్నారు. తల్చితితంగా ప్రభుత్వం శీస్తుపెట్టుకొన్న ప్రాజెక్టులను ఇచ్చి, కరువు పనులను, గంజికేంద్రాలను ప్రారంభించవలసి వచ్చింది.

ఆంధ్ర, తెలంగాణాలలో నీటి వసతులు అపారంగా ఉన్నాయి. కాని ఇంతవరకూ వాటిని అభివృద్ధి చరచి వినియోగంలోకి తీసుకొని రాలేదు. అందువలన ఆంధ్ర, హైద్రాబాదు రాష్ట్రాలకు తగినంతగా గ్రాంటులను, ఋణాలను ఇచ్చి అక్కడి ప్రాజెక్టుల నిర్మాణానికి తోడ్పడవలసినదిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

సందికొండకు ఉభయ ప్రభుత్వాల ఆమోదండంది

ఈ సందర్భంలో ఆంధ్ర, హైద్రాబాద్ రాష్ట్రాలకుచెందిన పి.డబ్ల్యు.డి. మంత్రులు నందికొండ ప్రాజక్టును గురించి చేసిన ఇటీవలనే ప్రకటనలు ప్రభుత్వ దృష్టికి తేవలచుకున్నాం. హైద్రాబాద్ ప్లానింగ్ వర్క్స్ శాఖా మంత్రి డా. మేలాక్కే, ఫిబ్రవరి 26 న హైద్రాబాద్ అసెంబ్లీలో 'డామ్' ను నిర్మించాలని తమ ప్రభుత్వం పట్టు బట్టుతుందని ప్రకటించారు అట్లాగే ఆంధ్ర అసెంబ్లీలో, ఆంధ్ర ఫ్లడ్‌కర్వ్స్ శాఖా మంత్రి శ్రీ సంజీవరెడ్డికూడా నందికొండ ప్రాజెక్టును ముందుగా నిర్మించాలంటూ హైద్రాబాద్ ప్రభుత్వంతో తాము యేకీభవిస్తున్నామని అంటూ, సిద్ధేశ్వరం ప్రాజెక్టును ఆంధ్ర ప్రభుత్వం నిర్మించుతుందనీ, అందుకు హైద్రాబాద్ ప్రభుత్వం ఆమోదించాలని కోరారు. కాబట్టి నందికొండప్రాజెక్టునే ముందు నిర్మించవలసి వుంటుందనే రెండు ప్రభుత్వాలూ యేకీభవిస్తున్నాయని బోధపడుతోంది. ప్లానింగ్ కమిషన్ అంతిమ నిర్ణయం చేసేస్థాయి సుప్రీమ్ అథారిటీని జ్ఞాపకం చెట్టుకోవాలని కోరుతున్నాం.

6. కమ్మాలు - కడప కాలువను 6 వేల క్యూసెక్కుల నీరు నిచ్చేలాగా నిర్మించాలనీ, ఇప్పుడమ్ముకుంటున్న సూనుపేల క్యూసెక్కుల అంచనాను తీసివేయాలనీ కోరుతున్నాం.

7. సోమశిలవద్ద, పెన్నానది కొక 'డామ్' ను కట్టడాన్ని గురించీ, ఆనది కొక రిజర్వాయరు నేర్పాటు చెయ్యటాన్ని గురించీ, అలవ్యం చెయ్యకుండా, వెంటనే సర్వేచేయించి, ప్రాజెక్టులను నిర్మించవలసిందిగా కోరుతున్నాం.

8. తుంగభద్ర ఎగువకాల్వ నిర్మాణాన్ని, గండికోట ప్రాజెక్టునూ ప్రథమ పంచవర్ష ప్రణాళికలోచేర్చాలి. వీటి నిర్మాణాన్ని ఒకేసారి సాగించుటూ, ఎగువకాలువ నీటిని గండికోట ప్రాజెక్టుకు అందించాలి.

4. వంశధార ప్రాజక్టును ప్రథమ పంచవర్ష ప్రణాళికలో చేర్చాలి.

వెనుకబడిన ప్రాంతాలకూ, నిత్యం కరువు కాటకాలతో బాధపడుతూన్న ప్రాంతాలకూ, తరుగు ప్రాంతాలకూ, ఈ ప్రాజక్టులు జీవితావసరాలని గుర్తించాలి. వీటినన